


హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# క్రీస్తు ముఖము

**మూలవాక్యము:- మత్త 26:67**

అప్పుడు వారు ఆయన ముఖముమీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి;

**1. బలమైన ముఖము:- లూకా 9:53**

ఆయన యెరూషలేమునకు వెళ్ల నభిముఖుడైనందున వారాయనను చేర్చుకొనలేదు.

**2. సాగిలపడిన ముఖము:- మత్త 26:39**

కొంతదూరము వెళ్లి, సాగిలపడి– నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.

**3.ఉమ్మివేయబడ్డ ముఖము:మత్త 26:67**

అప్పుడు వారు ఆయన ముఖముమీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి;

**4. ముసుకు వేయబడిన ముఖము:- మార్కు 14:65**

కొందరు ఆయనమీద ఉమ్మివేసి ఆయన ముఖమునకు ముసుకువేసి ఆయనను గుద్దుచు– ప్రవచింపుమని ఆయనతో చెప్పసాగిరి. బంట్రౌతులును ఆయనను అరచేతులతో కొట్టి పట్టుకొనిరి.

5. కొట్టబడిన ముఖము:- లూకా 22:63,64

యేసును పట్టుకొనిన మనుష్యులు ఆయనను అపహసించి కొట్టి, ఆయన ముఖము కప్పి– నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమని ఆయనను అడిగి

**6. ప్రకాశించిన ముఖము:- మత్త 17:2**

ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను.

**7. మహిమ గల ముఖము:- 2కొరింథీ 4:5**

అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను.

**8. ఉగ్రతా ముఖము:- ప్రక 6:16**

భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును కొండ గుహలలోను, బండల సందులలోను దాగుకొని– సింహాసనాసీనుడైయున్నవాని యొక్కయు, గొఱ్ఱెపిల్లయొక్కయు ఉగ్రత మహాదినము వచ్చెను; దానికి తాళజాలినవాడెవడు?

ప్రక 20:11 మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను; వాటికి నిలువ చోటు కనబడకపోయెను.

**9. ఆహ్లాదకరమైన ముఖము:- ప్రక 22:4**

ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు; ఆయన నామము వారినొసళ్ల యందుండును.

**10.వికారముఖము వానిగాను:- యెష 52:14**

నిన్ను చూచి యే మనిషిరూపముకంటె అతని ముఖమును, నరరూపముకంటె అతని రూపమును చాలా వికారమని చాలమంది యేలాగు విస్మయమొందిరో

**11.మనోహర ముఖము:** పరమ 2:14- బండ సందులలో ఎగురు నా పావురమా, పేటుబీటల నాశ్రయించు నా పావురమా, నీ స్వరము మధురము నీ ముఖము మనోహరము నీ ముఖము నాకు కనబడనిమ్ము నీ స్వరము నాకు వినబడనిమ్ము.

12. దుష్టుల విరోధమైన ముఖము: 1పేతురు 3:12

ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయు వారికి విరోధముగా ఉన్నది.

13.సాగిలపడిన ముఖము : మత్తయి 26:39

కొంత దూరము వెళ్లి, సాగిలపడి- నా తండ్రి, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.

14.కొట్టబడిన ముఖము: లూకా 22:64

నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమని ఆయనను అడిగి ఆయనకు విరోధముగా ఇంకను అనేక దూషణ వచనములాడిరి.

**యెష 53:2,3** లేతమొక్కవలెను ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను అతడు ఆయన యెదుట పెరిగెను. అతనికి సురూపమైనను సొగసైనను లేదు మనమతని చూచి, అపేక్షించునట్లుగా అతనియందు సురూపము లేదు. అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి.

ఏదేనులో ఆదాము పోగొట్టుకున్న మహిమా స్వరూపమును మనకు ఇవ్వటానికి, ధవళవర్ణుడు, రత్నవర్ణుడు, పదివేల మందిలో అతి కాంక్షనీయుడైన మన ప్రభువు తన ముఖాన్ని వికారము చేసుకోవటానికి వెనుదీయలేదు. **కాబట్టి ఆ త్యాగాన్ని మనము దూషింపబడనీయక మన పరిశుద్ధాత్మను కాపాడుకుందాం. పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయకారిగా ఉండును గాక! ఆమేన్.**